
# గుండె గూడు ఉంది

## — బలభద్రపాత్రుని రమణి

"అమ్మగారూ" అన్న పిలుపుకి, పప్పు రుబ్బుతున్న వసంత తల ఎత్తకుండానే "ఏవిటే మంగీ" అంది.

"ఇటు చూడండి" అంది మంగి.



ముంజేత్తో రేగిన జుట్టు సవరించుకుంటూ, విసుగ్గా "ఏవిటే" అంటూ తల ఎత్తింది వసంత.

మంగి చేతిలో చిన్న రెక్కలు రాని పావురం పిల్ల తెల్లగా మెరిసిపోతోంది. "దాన్ని ఎక్కడినించి పట్టుకొచ్చావే బాబూ!" అంటూ అరిచింది వసంత.

"ఎక్కడినించి వచ్చిందో నమ్మా గుడిసె మీద వాలింది. కుక్కలు నోట కరుచుకుపోతాయని తీసుకొచ్చాను. ఉండనీయండమ్మా పిల్లలు ఆడుకుంటారు" అంది మంగి.

వసంత రుసరుసలాడ్తూ "ఆ ... ఆ ... ఈ అద్దె ఇంట్లో మాకే జాగా చాలక చస్తుంటే, మాతోబాటు ఇదొకటా! చాలు, చాల్లే తీసుకుపో! " అంది.

ఇంతటికీ పిల్లలు చూడనే చూశారు. బుజ్జిగాడు పరిగెత్తుకొస్తూ "అరే .. ఏంటిదీ .. భలే బావుందే... నాకియ్యవా!" అంటూ మంగి చేతిలోంచి లాగేసుకున్నాడు.

"పావురం రా తమ్ముడూ ... కరుస్తుందేమో జాగ్రత్త!' ' అంటూ కాస్త దూరంగానే నిలబడి అరిచింది పాప.

"పావురం లేదు, హంసా లేదు. దాన్ని వదిలెయ్యండి, మనకొద్దు" అని వసంత అరుస్తూ ఉండగానే, బుజ్జిగాడు దాన్ని తీసుకుని "మేం ఆడుకుంటాం, ఇవ్వం" అంటూ డాబామీదకి పరిగెత్తి పోయాడు.


"ఇదొకటి తెచ్చిపెట్టావు అనవసరంగా! ఊ .. ముందు ఆ అంట్లుతోము" అని వసంత మళ్లీ పనిలో జోరబడింది.

సాయంత్రం భర్త సుధాకర్ ఇంటికి వచ్చాక కాఫీ ఇస్తూ "ప్రొద్దుట గుడిలో మీ అమ్మగారు కనిపించారు" అంది.

ఎప్పటిలా 'అత్తయ్య' అనకుండా 'మీ అమ్మగారు' అనడం వల్ల సుధాకర్‌కి చివుక్కుమనిపించినా, "ఏవందీ?' ' అన్నాడు.

"ఏం లేదు. అంతా మామూలే" అని లోపలికి వెళ్ళిపోయింది వసంత.

సుధాకర్‌కి ఆఫీసులో మూర్తి అన్న మాటలు గుర్తొచ్చాయి. "మీ ఫాదర్ కనిపించారోయ్ నిన్న రేషన్ షాప్‌లో, పాపం చాలా పెద్దవారయిపోయారు. నిలబడలేక కిందే కూర్చుండిపోయారు" అన్నాడు.




సుధాకర్‌కి కాఫీ గుటకపడలేదు. అది అక్కడ ఉంచి ॰ వేళ్లిపేపర్ చేతిలోకి తీసుకున్నాడు.

"డాడీ .. ఇదిగో చూడు మనింటికి ఎవరొచ్చారో" ంటూ బుజ్జిగాడు పావురాన్ని తెచ్చి మీదొదిలాడు.

"ఏవిటిది? వసంతా ... వసూ .. " అంటూ కేకలు ట్టాడు సుధాకర్.

వసంత వచ్చి పావురాన్ని చూసి "మంగి తెచ్చింది. ంకా రెక్కలు రాని చిన్న పిల్లలా వుంది. ఉండనీయండి దే పోతుంది ఎప్పుడో!" అంది. పిల్లలు కృతజ్ఞతగా తల్లి ు చూశారు.

వసంత వంట పని పూర్తి చేసుకుని వచ్చేసరికి ుధాకర్ కూడా పిల్లలతో కలిసి దానితో ఆడ్తున్నాడు. ప్పుడే దానికి 'పరీ' అని నామకరణం కూడ ిగిపోయింది. పరీ అనగానే అది ఎగురుకుంటూ వాలనీ తన భుజం మీద వాలాలనీ ఎన్నెన్నో కలలు ుడం మొదలెట్టాడు బుజ్జిగాడు. క్షణాల్లో దాని కోసం గూడు తయారు చేసి బాత్‌రూంలో పెట్టారు. బియ్యం, ుప్పు ఎవరికి తోచినవి వాళ్లు పెట్టారు. సుధాకర్ ాడా చిన్నపిల్లాడే అయిపోయాడు.

మరునాడు స్కూల్‌కి వెళ్తూ పిల్లలు దాన్ని వదలలేక ిలిపెట్టి వెళ్ళారు. వసంత పనంతా పూర్తయ్యాక దాని ు వెళ్ళింది. తెల్లగా మల్లెమొగ్గలా ముడుచుకుని ర్చుమంది అది. 'పరీ' అని నెమ్మదిగా పిలిచింది ంత. అలికిడికి మెడ తిప్పి వయ్యారంగా చూసింది ి. వసంత దాన్ని సున్నితంగా చేతుల్లోకి తీసుకుని ురింది.

పిల్లలు బడి వదిలిపెట్టాకా ఎక్కడికీ వెళ్లడం లేదు. దాంతో ఆడడమే వాళ్లకి సరిపోతోంది. సుధాకర్ కూడా ఇంటికి రాగానే పావురాన్ని కాసేపు చేతిలోకి తీసుకుంటాడు. వసంత ముద్దు ముద్దుగా వీసుక్కుంటూనే వాళ్ళ మురిపాల్లో భాగం పంచుకుంటుంది. ఒక వారం రోజుల్లోనే వాళ్ల కుటుంబ సభ్యుల్లో అదీ చేరిపోయింది. ఇంటికి వచ్చిన వాళ్లు దాన్ని చూసి 'ఎంత బావుందో' అని మెచ్చుకుంటూ ఉంటే వసంతకి గర్వంగా ఉంటోంది. మధ్యాహ్నాలు పెరట్లో వదిలి పెడ్తే అది రెక్కలు అల్లార్చుకుంటూ కాస్త దూరం ఎగరడం ప్రాక్టీసు చేస్తోంది. వసంత అక్కడ కూర్చుని కుక్కలూ, పిల్లులూ రాకుండా కాపలా కాసేది.

**బహుమతి ప్రశ్న : 219కి సరైన సమాధానం**

**దేశంలోని రాయగఢ్ జిల్లా (మహారాష్ట్ర)ను మోడల్ హెల్త్ డిస్ట్రిక్ట్‌గా అభివృద్ధి చేయబోతున్నారు.**

**ఈ సమాధానాన్ని పాఠకులెవరూ రాయనందున ఈ వారం బహుమతి విజేత లేరు.**

"అమ్మా అమ్మమ్మ వచ్చింది" అని కేకలు పెట్టుకుంటూ పిల్లలు అనసూయమ్మగార్ని చుట్టేశారు. వసంత బయటికి వచ్చి తల్లిని చూసి చాటంత మొహంతో "రామ్మా .. రా" అంటూ లోపలికి తీసుకెళ్లింది. మంచి నీళ్లు అందిస్తూ 'నాన్నగారు కులాసానా' అని అడిగింది.

అనసూయమ్మ నవ్వి "ఈ వయసులో మా కులాసాంకేం కానీ .. మీరంతా బావున్నారా?" అంది.

పిల్లలు ఇంత లోపల 'పరీ' ని తెచ్చి ఆవిడ మీద వదిలేశారు. ఆవిడ 'కెవ్వు'న అరిచి "ఇదెక్కడి గోలే?" అంది.

వసంత నవ్వుతూ అది ఇంటికి వచ్చిన వైనం అంతా వివరించింది. "హాయిగా ఎగిరే పక్షిని బంధించారు. దాన్ని స్వేచ్ఛగా వదిలి పెట్టెయ్" అందావిడ.

"మేమేం పంజరంలో పెట్టలేదు. దానికే ఇంకా రెక్కలు రాలేదు. బయట వదిలితే ఏ కుక్కో చంపేస్తుంది పాపం!" అంది వసంత.

"మీ అత్తగారూ, మావగారూ బావున్నారా" అడిగింది తల్లి.

"ఆ ... ఈ మధ్యే వెళ్లి చూసొచ్చాం" అంది వసంత.

"పాపం ... ఈ వయసులో వాళ్లు ఒంటరిగా ..." అని ఆ పై మాటలుపూర్తి చేయ్యకుండా వదిలేసింది ఆవిడ.

వసంత ముక్కు పుటాలు అదుర్తుండగా "పెద్ద వయసని చెప్పి ఏం చాదస్తం తగ్గించుకున్నారు చెప్పు! అన్నింట్లోనూ ముక్కు దూరుస్తూ ఒక్క రోజు మమ్మల్ని స్వేచ్ఛగా వదిలి పెట్టలేదు. ఇద్దరు పిల్లలకి తల్లినయినా ఇంకా కొత్త కోడలిలాగే పడుండాల్సొచ్చింది నేను. అయినా లోకంలో వాళ్ళిద్దరే విడిగా వున్నారా. ఏం? మీరు మాత్రం లేరూ? అన్నయ్య పెళ్లి చేసుకున్నే మరునాడే విడి కాపురం పెట్టాడు కాబట్టి ఎవరూ విమర్శించలేదు' ' అంది.

అనసూయమ్మ ఇంక ఆ విషయం ఎత్తలేదు. సుధాకర్ వచ్చాకా పిచ్చాపాటీ మాట్లాడి కాలక్షేపం చేసారు.

తెల్లవారాక వసంత ఎప్పటిలాగే పావురాన్ని తెచ్చి పెరట్లో వదిలి, దాని ముందు కాసిని నూకలు చల్లి లోపలికి వెళ్ళింది.

బుజ్జీ, పాపా స్కూల్‌కి వెళ్తూ దానికి 'టాటా' చెప్పి వేళ్ళారు. సుధాకర్‌ని కూడా ఆఫీసుకి పంపించాకా వసంత తల్లితో కబుర్లు చెప్తూ కూర్చుండిపోయింది. చాలా సేపయ్యాకా పెరట్లోకి వచ్చి చూస్తే పావురం పిట్టగోడ మీద కూర్చుని కనిపించింది.


"అమ్మా దీనికి ఎగరడం వచ్చేసిందే!" అని కేక పెట్టింది వసంత.

అనసూయమ్మగారు హడావిడిగా రాగానే ఆ చప్పుడుకి అది ఒక్కసారిగా రెక్కలు సారించి ఎగిరిపోయింది. వసంత 'అయ్యో.. అయ్యో' అంటూ ఉండగానే అది ఎగిరిపోయింది. వసంత కాస్త దూరం దాని కోసం పరిగెత్తింది. కానీ ఎక్కడా జాడలేదు. "పిల్లలు వచ్చి ఏడిస్తే ఏం చెప్పాలీ?" అని బాధపడింది వసంత. ఆ రోజంతా అది మళ్లీ ఎగిరి వెనక్కి వచ్చేస్తుందని ఆశగా చూస్తూనే వుంది. అన్నం తినాలనిపించకపోయినా తల్లి కోసం తిన్నాననిపించింది. పిల్లల మీద వంక పెట్టినా ఆమెకీ బెంగగానే అనిపించింది. సాయంత్రం సాయంత్రం పిల్లలు వస్తూనే దాని గూడు దగ్గరికి వెళ్ళి 'పరీ, పరీ' అని పిలచారు. అనసూయమ్మ నెమ్మదిగా వాళ్లకి అసలు సంగతి చెప్పింది. బుజ్జిగాడు కాళ్లు బాదుకుంటూ శివతాండవం మొదలెట్టేశాడు.

పాప ఏడుస్తూ "అంతా మమ్మీ వల్లే! సరిగ్గా చూసుకోలేదు" అంది. సుధాకర్ కూడా పిల్లల్ని ఊర్కోపెట్టడానికి విశ్వ ప్రయత్నం చేశాడు. వాళ్లకి దాని గూడు బోసిగా కనిపించగానే గుండెల్లో ఏదో తెలియని బెంగ రేగింది.

"అలా ఎగిరిపోతుందనుకోలేదండీ!" కన్నీళ్లతో బేలగా అంది వసంత.

"రెక్కలు వచ్చాక ఉంటాయనుకున్నావా పిచ్చిదానా?



బ్యాంకులో తెచ్చిన ఈ నోట్లు ఇంత భయంకరంగా వున్నాయేంటండీ?

రిజర్వు బ్యాంకులో పాత నోట్లు... దొడ్డిదారిన వస్తున్నాయేమో!!

- గీత

' అంది అనసూయమ్మ.

సుధాకర్, వసంత ఆమె వైపు తలలు తిప్పారు.

అనసూయమ్మ నవ్వి " ఒక్క వారం రోజుల్లోనే ఇంతగా మమకారం పెంచుకుని అది ఎగిరిపోతే ఏడుస్తున్నావే! మరి కనీ, పెంచీ ఇంత వాళ్లని చేసిన తల్లిదండ్రుల మాటో, ఆ గూడు చూసి మీ గుండె చెరువవుతుంటే, అనుక్షణం పిల్లలనీ, వాళ్ల తాలూకు ఆలోచనలనీ పంచుకుంటూ బ్రతికిన తల్లి తండ్రుల్ని పెద్దవయసులో వాళ్ల కర్మకి వాళ్లని వదిలి పెట్టి రెక్కలు వచ్చాయికదా అని ఎగిరిపోయే పిల్లలది ధర్మమేనా! ఆ తల్లి తండ్రుల గుండె లేమవ్వాలి? ఆఖాళీ గూడుని ఎవరు పూడుస్తారు? పిల్లలకోసం త్యాగాలు చెయ్యడంతోనే ఆనందాన్ని వెతుక్కుంటూ బ్రతుకంతా ఖర్చు చేసేసిన వృద్ధులైన మాలాంటి తల్లితండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి! వయసుతో బాటు వచ్చే ఈ చిన్న చిన్న చాదస్తాలని భరించడమో లేక చిరునవ్వుతో కొట్టి పారెయ్యడమో చెయ్యలేరా! ఇలా అంటున్నానని ఏం అనుకోకండమ్మా! నే వెళ్లొస్తా " అంది.

సుధాకర్‌కి ఆవిడ మాటలకి కంటనీరు తిరిగింది. రేషన్ షాప్ క్యూలో నిలబడలేక నిస్సత్తువగా కూలబడుతున్న తండ్రి కళ్లల్లో మెదిలాడు.


వసంతకి గుడిలు కనిపించి "వాడు బావున్నాడా? పిల్లలు మమ్మల్ని తలుచుకుంటున్నారా?" అని డగ్గుత్తికలో అడిగిన అత్తగారు జ్ఞాపకం వచ్చింది.

"అమ్మా! ఈ సారి నువ్వు ఈ ఇంటికి కాదు, మా ఇంటికే రా! మేము మా మావయ్యగారూ, అత్తయ్యగారూ దగ్గరికి వెళ్ళిపోతాం" అంది కన్నీళ్లు తడుచుకుంటూ.

సుధాకర్ నమ్మలేనట్లు చూశాడు.

అనసూయమ్మ కూతురి వైపు గర్వంగా చూసింది.

⊙

నిత్యం మీ వంటలకు, ఘుమఘుమలాడే ఊరగాయలకు

అగ్ మార్క్

**A.S. బ్రాండ్** పప్పునూనె మరియు

**మేన్షన్ బ్రాండ్** నువ్వులనూనెలనే వాడండి.

85 సం॥లుగా మీ సేవలో




5 కె.జి., 2 కె.జి. 1 లీటరు ప్యాకింగ్‌లతో నువ్వుపప్పు ప్యాకను **ఉచితంగా పొందండి.** ఈ అవకాశం స్టాకు ఉన్నంత వరకు మాత్రమే.

అంబటి సుబ్బన్న అండ్ కో., సామర్లకోట, ఆంధ్రప్రదేశ్ ESTD: 1910

TARA • 1870

**బ్రాంచీలు:** డా. ఉళ్ళక్కి స్ట్రీట్, తెనాలి-1, ఫోన్స్: 24550, 24721, 1-3-166, రాజామొదలియార్ స్ట్రీట్, కళాసీగూడ, సికింద్రాబాద్-3, ఫోన్స్: 7730530, 7730160.
**డిస్ట్రిబ్యూటర్లు:** మెస్సర్స్ మాజేటి వీరరాఘవయ్య, శోభనాద్రిలైను, విజయవాడ-1, ఫోన్: 423567. మెస్సర్స్ ఇమ్మిడిశెట్టి రామకృష్ణయ్య సన్స్, బరంపురం-2, ఫోన్స్: 202043, 204389. మెస్సర్స్ అశోక్ స్టోర్స్, 183, శరత్‌బోస్ రోడ్, కలకత్తా: 26, ఫోన్స్: 4664312, 4660605. మెస్సర్స్ హీరా ట్రేడింగ్ కంపెనీ, గోలిమూరి బజార్, జంషెడ్‌పూర్-3 ఫోన్స్: 424846, 428944. మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్, 1/545, చౌక్‌బజార్, కర్నూలు-1, ఫోన్స్: 24076, 23558, 21398.